# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 197 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 9 అక్టోబర్ 2025


# ఏకపక్ష నిర్ణయాలేనా

- ఏమైంద సమన్వయ కమిటీ..
- టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి గత ఎన్నికల్లో బరిలోకి దిగి 164 అసెంబ్లీ స్థానాలను దక్కించుకున్నాయి.
- ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని అందులో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ చేశాయి.
- మూడు పార్టీల నుంచి ముఖ్యమైన ఇద్దరు నేతల చొప్పున రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి.
- ఎన్నికలకు ముందు మాత్రమే ఈ సమన్వయ కమిటీ పనిచేసింది
- ఎన్నికల ముందు వరకే.... ఎన్నికల సమయంలో పొత్తులు, వివాదాలు, సీట్లు రాకపోవడంతో అలకలు వంటి వాటిపై ఈ సమన్వయ కమిటీ దృష్టి పెట్టి జిల్లాల వారీగా పర్యటించి వాటిని సమర్థవంతంగా విభేదాలను అణిచివేయగలిగింది



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ లో 2024 శాసనసభ ఎన్నికలకు మూడు పార్టీలు కలసి పోటీ చేశాయి. టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి గత ఎన్నికల్లో బరిలోకి దిగి 164 అసెంబ్లీ స్థానాలను దక్కించుకున్నాయి. కూటమి ఏర్పడిన తర్వాత మూడు పార్టీల అగ్ర నేతలు కలసి ఒక నిర్ణయానికి వచ్చారు. ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని అందులో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ చేశాయి. రాష్ట్ర స్థాయిలో ఒక సమన్వయ కమిటీని కూడా మూడు పార్టీలు కలిసి ఏర్పాటు చేశాయి. మూడు పార్టీల నుంచి ముఖ్యమైన ఇద్దరు నేతల చొప్పున రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. అయితే ఎన్నికలకు ముందు మాత్రమే ఈ సమన్వయ కమిటీ పనిచేసింది. ఎన్నికల ముందు వరకే.... ఎన్నికల సమయంలో పొత్తులు, వివాదాలు, సీట్లు రాకపోవడంతో అలకలు వంటి వాటిపై ఈ సమన్వయ కమిటీ దృష్టి పెట్టి జిల్లాల వారీగా పర్యటించి వాటిని సమర్ధవంతంగా విభేదాలను అణిచివేయగలిగింది. అందుకే టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతల - మిగతా3లో

# 10 నుంచి పోరుబాటకు జగన్

- ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది.
- ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ
- ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది. ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని





## ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

- ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం
- ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి.
- గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.

## రూ.87,520 కోట్లతో విశాఖలో

# రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్

- రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం
- 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు



**అనంతపురం**

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం - మిగతా3లో

## ‘అమెరికా’ ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?



- ‘26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి
- ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు
- ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు.
- మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట



# కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

- ఆరుగురి సజీవ దహనం
- రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు
- మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు
- బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం


**రాయవరం**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. మరికొందరికి గాయాలయ్యాయి. - మిగతా3లో

## ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీరు...

# రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**న్యూఢిల్లీ :** ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీటిని సేకరించడం, వాతావరణంలోని హానికర కర్బన ఉద్గారాలను బంధించడం వంటి అసాధారణ పనులకు వీలు కల్పించే వినూత్న ఆవిష్కరణకు ఈ ఏడాది రసాయన శాస్త్రంలో అత్యున్నత పురస్కారం లభించింది. 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని ముగ్గురు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జపాన్‌కు చెందిన సుసుము కిటగావా, ఆస్ట్రేలియాకు చెందిన రిచర్డ్ రాబ్సన్, అమెరికాకు చెందిన ఒమర్ ఎం. యాఘీలను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం ప్రకటించింది.'మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్' (ఓఈఊబ)గా పిలిచే ప్రత్యేకమైన అణు నిర్మాణాలను అభివృద్ధి చేసినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. ఈ శాస్త్రవేత్తలు లోహ అయాన్లను (మూలస్తంభాలుగా), పొడవైన కర్బన అణువులతో (సంధానకర్తలుగా) కలిపి సూక్ష్మస్థాయిలో ఖాళీలతో కూడిన స్ఫటికాలను రూపొందించారు. ఈ ఖాళీలు వాయువులు, ఇతర రసాయనాలను నిల్వ చేయడానికి లేదా రసాయనిక చర్యలు జరపడానికి గదుల్లా పనిచేస్తాయి. వీటిని ఉపయోగించి పర్యావరణంలోని విషవాయువులను నిల్వ చేయడం, నీటిలోని హానికర రసాయనాలను వేరుచేయడం, ఫార్మా వ్యర్థాలను విచ్ఛిన్నం చేయడం వంటి ఎన్నో క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చు.ఈ రంగంలో 1989లో రిచర్డ్ రాబ్సన్ తొలి అడుగులు వేయగా, ఆ తర్వాత సుసుము కిటగావా, ఒమర్ యాఘీ తమ పరిశోధనలతో దీనిని మరింత ముందుకు తీసుకెళ్లారు. కిటగావా ఈ నిర్మాణాల్లోకి వాయువులు స్వేచ్ఛగా ప్రవహిస్తాయని నిరూపించగా, యాఘీ అత్యంత స్థిరమైన ఓఊఈలను సృష్టించి, వాటిని మనకు కావాల్సిన విధంగా మార్చుకునే పద్ధతిని ఆవిష్కరించారు. వీరి కృషి ఫలితంగా ఇప్పటివరకు పదివేల రకాలకు పైగా ఓఊఈలు రూపుదిద్దుకున్నాయి."మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మనకు అవసరమైన సరికొత్త ప్రయోజనాలతో పదార్థాలను రూపొందించుకోవడానికి ఇవి ఊహించని అవకాశాలను అందిస్తున్నాయి" అని నోబెల్ కమిటీ ఛైర్మన్ హైనర్ లింకే ఈ సందర్భంగా ప్రశంసించారు.




మా కంపెనీలో ఐదుగురు నోబెల్ గ్రహీతలున్నారన్న పిచాయ్

2025 సంవత్సరానికి గాను భౌతికశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని గెలుచుకున్న శాస్త్రవేత్తలు జాన్ మార్టినిస్, మైఖేల్ డేవొరే, జాన్ క్లార్క్‌లను గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అభినందించారు. ఈ విజేతల్లో ఇద్దరు గూగుల్‌కు చెందిన క్వాంటం ఏఐ ల్యాబ్‌తో కలిసి పనిచేసిన వారని ఆయన గుర్తుచేసుకున్నారు. క్వాంటం మెకానిక్స్ రంగంలో వారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలకు ఈ పురస్కారం దక్కింది.ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "మైఖేల్ డేవొరే, జాన్ మార్టినిస్, జాన్ క్లార్క్‌లకు నోబెల్ బహుమతి గెలుచుకున్నందుకు అభినందనలు. మైఖేల్ మా క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్ ఆఫ్ హార్డ్‌వేర్ కాగా, జాన్ మార్టినిస్ చాలా ఏళ్లు హార్డ్‌వేర్ టీమ్‌కు నాయకత్వం వహించారు" అని పిచాయ్ తన పోస్టులో పేర్కొన్నారు. 1980వ దశకంలోనే వీరు క్వాంటం మెకానిక్స్‌లో ప్రాథమిక పరిశోధనలకు పునాదులు వేశారని ఆయన ప్రశంసించారు.ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో స్థూల క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌ను కనుగొన్నందుకు గాను రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతిని ప్రకటించింది. 1984-85 మధ్యకాలంలో వీరు సూపర్ కండక్టర్లతో కూడిన ఒక ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పై కీలక ప్రయోగాలు చేశారు.తాను ఇటీవలే శాంటా బార్బరాలోని గూగుల్ క్వాంటం ల్యాబ్‌ను సందర్శించానని, అక్కడ జరుగుతున్న పురోగతిని చూసి ఆశ్చర్యపోయానని పిచాయ్ తెలిపారు. గూగుల్ సంస్థలో ఇప్పటివరకు ఐదుగురు నోబెల్ బహుమతి గ్రహీతలు ఉండటం గర్వంగా ఉందని, కేవలం రెండేళ్లలోనే మూడు నోబెల్ బహుమతులు తమ సంస్థతో సంబంధం ఉన్నవారికి రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ప్రస్తుతం మైఖేల్ డేవొరే గూగుల్ క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తుండగా, యేల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. జాన్ మార్టినిస్ 2020లో గూగుల్ నుంచి వైదొలగి, 2022లో సొంతంగా క్వాంటం కంప్యూటింగ్ స్టార్టప్‌ను ప్రారంభించారు.

# ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

**పాట్నా :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.బిహార్‌లో నవంబర్ 6న మొదటి దశలో 18 జిల్లాల్లోని 108 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఇందులో ఉత్తర, మధ్య, పశ్చిమ, దక్షిణ బిహార్‌లోని కొన్ని ముఖ్య నియోజకవర్గాలు చేరుతాయి. దర్భంగా, ఆరా, బిహార్‌షరీఫ్, నలంద, బక్సర్, చాప్రా, పట్నా వంటి ప్రాంతాలు ఇక్కడ భాగస్వామి. ఈ జిల్లాలు బీజేపీ, జేడీయూ కలిసి బలమైన పట్టు కలిగిన ప్రదేశాలుగా పరిగణించబడతాయి. రెండో దశలో, నవంబర్ 11న 20 జిల్లాల్లోని 120 స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. రక్సాల్, సుపౌల్, కటిహార్, కిషన్‌గంజ్, పూర్ణియా వంటి సరిహద్దు జిల్లాలు ఇక్కడ ప్రధానంగా ఉంటాయి, ఇవి ముస్లిం జనాభా ఆధిక్యత కలిగిన ప్రాంతాలు. మొత్తంగా రెండు విడతల్లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ విభజన ప్రథమ దశలో ఎన్‌డీఏకు అనుకూలంగా, రెండో దశలో మహాఘట్‌బంధన్‌కు అవకాశాలు కల్పిస్తుందని విశ్లేషకులు అంచనా.బిహార్‌లో రెండు కూటములు ప్రధానంగా ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ (బీజేపీ?జేడీయూ), ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ (ఆర్‌జేడీ?కాంగ్రెస్). ఈ కూటముల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అంచనా. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక, సీటు పంపిణీలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ కసరత్తు కూటముల మధ్య సమతుల్యతను పరీక్షిస్తుంది. ఎల్‌జేపీ విభజన, ఈ ప్రక్రియను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ఫలితంగా, చిన్న పార్టీలు ఓట్లను చీల్చే అవకాశం పెరిగింది.ప్రీ పోల్ సర్వేలు ఎన్‌డీఏ, మహాఘట్‌బంధన్ మధ్య సమాన పోటీని సూచించాయి, అయితే మహాఘట్‌బంధన్‌కు స్వల్ప ఆధిక్యం (52%) ఎన్డీఏకు (38%) ఉందని ఒపీనియన్ పోల్స్ చెప్పాయి. కానీ సెప్టెంబర్ నుంచి పరిస్థితి మారింది. నీతీష్ కుమార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా



డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వ్యవస్థ, ఓటర్ల మనసులను ఆకర్షించాయి. మహిళల ఖాతాల్లో ఆగస్టు?సెప్టెంబర్‌లో బదిలీలు సమయానికి చేయబడటం, యువతకు రూ.10 వేల సహాయ పథకం ప్రారంభం వంటివి ఈ మార్పుకు మూలం. నీతీష్‌కు రాష్ట్రవ్యాప్తంగా భావోద్వేగ సానుభూతి ఉండటం వల్ల, కూటమి మార్పులు జరిగినా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇది ఎన్‌డీఏకు మొత్తం బలాన్ని పెంచుతూ, పోటీని ఒక్కసారిగా మలుపు తిప్పుతోంది.బిహార్ ఎన్నికలు కుల ఆధారిత ఓటు బ్యాంకుల చుట్టూ తిరుగుతాయి. మహాఘట్‌బంధన్‌కు ముస్లిం సమాజం (17%), యాదవులు (14%) ప్రధాన మద్దతు. అయితే చదువుకున్న యువ యాదవులు స్వల్పంగా ఎన్‌డీఏ వైపు మొగ్గు చూపవచ్చు. ఎన్‌డీఏ వైపు అగ్రవర్ణాలు, ఓబీసీలు బలంగా ఉంటారు. దళితులు (20%)లో మూసహార్ కమ్యూనిటీ (5%)కు హిందుస్తాన్ అవామీ మోర్చా, ఆర్‌జేడీ, ఎల్‌జేపీ (ఇది రెండు భాగాలుగా విభజించబడి, ఒకటి కాంగ్రెస్‌తో, మరొకటి బీజేపీతో) మద్దతు ఉంది. చమార్ సమాజం మహాఘట్‌బంధన్‌కు సానుకూలం. ఈ స్పష్టమైన విభజనల మధ్య తటస్థ ఓటర్లు, చిన్న పార్టీల ప్రభావం కీలకం. జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిశోర్) మద్దతు 10% నుంచి 6%కి తగ్గడం, ఎన్‌డీఏకు అనుకూలం. ఆప్ అన్ని స్థానాల్లో పోటీ ప్రకటించడం వల్ల ఓట్లు చీలే అవకాశం ఉంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు విభజించబడితే, జేడీయూ?బీజేపీ కలిసి మెజారిటీ సాధించవచ్చు.ఇక ఇప్పటి వరకు మోదీ రంగంలోకి దిగలేదు. ఆయన కూడా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున నాలుగైదు సభలు నిర్వహించే అవకాశం ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం చాలా రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో బిహార్ ఎన్నికల్లో కూడా అదే నినాదంతో ముందుకు సాగే అవకాశం ఉంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో మోదీ వచ్చిన తర్వాత పరిస్థితులు మరింత మారుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 67 స్థానాలు 3 వేల ఓట్ల మెజారిటీతోనే నిర్ణయించబడ్డాయి, ఇది ఈసారి కూడా హోరాహోరీ పోటీ సూచిస్తోంది. తటస్థ ఓటర్లు తగ్గుతున్న నేపథ్యంలో, పథకాలు, నాయకుల ఇమేజ్ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. మొత్తంగా, ఎన్‌డీఏకు స్వల్ప ఆధిక్యం కనిపిస్తున్నా, మహాఘట్‌బంధన్ సరిహద్దు ప్రాంతాల్లో బలపడితే సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ ఎన్నికలు బిహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని రాస్తాయని అంచనా.

# భారత్‌కు 135 మందితో వచ్చిన బ్రిటిష్ ప్రధాని స్టార్మర్

**ఇంటర్నెట్ డెస్క్:** బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇవాళ భారతదేశానికి వచ్చారు. ఇది భారత దేశంలో ఆయన మొదటి అధికారిక పర్యటన. ఈ ఉదయం (అక్టోబర్ 8)న ముంబై చత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కీర్ బృందం దిగింది. వారిని మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలు ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ సాదరంగా ఆహ్వానించారు. యూకే నుంచి 125 మంది సభ్యులతో గరిష్ట స్థాయి వాణిజ్య డెలిగేషన్‌తో వచ్చిన స్టార్మర్, అనంతరం ముంబైలో వ్యాపారవేత్తలతో సమావేశమయ్యారు. తాజ్‌మహల్ ప్యాలెస్‌లో వ్యాపారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిస్పోజబుల్ కెమెరాతో సెల్ఫీ తీసుకున్న ఆయన ఆటోగ్రాఫ్ మూమెంట్ వైరల్ అయింది. యూకే ప్రధాని కీర్ స్టార్మర్, భారత పర్యటన గురించి మన ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. 'భారత్‌కు మొదటి చారిత్రక సందర్శనకు వచ్చిన యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌ను స్వాగతిస్తున్నా.. యూకే నుంచి వచ్చిన అతి పెద్ద వాణిజ్య డెలిగేషన్‌తో సమావేశం కోసం ఎదురుచూస్తున్నా.. రేపటి మా సమావేశంలో.. ఇరుదేశాలు బలమైన, పరస్పర లాభదాయక భవిష్యత్తు సాధించే దిశగా ముందుకు వెళ్లడానికి ఆత్రంగా ఎదురు చూస్తున్నాను' అని మోదీ పేర్కొన్నారు. ఇలా ఉండగా, బ్రిటన్ ప్రధాని భారత పర్యటన భారత్-యూకే భాగస్వామ్యానికి కొత్త అధ్యాయాన్ని రాస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. రేపు, అక్టోబర్ 9, 2025న ముంబైలో పీఎం మోదీ, స్టార్మర్ మధ్య చర్చలు జరగనున్నాయని తెలిపింది. 'విజన్ 2035' రోడ్‌మ్యాప్ ప్రకారం, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాల్లో పురోగతిని సాధించడమే లక్ష్యంగా ఇరు దేశాలు సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. భారత్-యూకే కాంప్రెహెన్సివ్ ఎకనామిక్ అండ్ ట్రేడ్ అగ్రిమెంట్ ఇందులో కీలక భూమిక పోషించే అవకాశం ఉంది. ఇలా ఉండగా, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తన భారత పర్యటన గురించి, చాలా ఆసక్తికర సందేశాన్ని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'నేను ముంబైలో బ్రిటిష్ వ్యాపారానికి నాంది పలుకుతున్నాను. ఎందుకంటే భారతదేశంలో బ్రిటిష్ వ్యాపారాలు వృద్ధి చెందితే, స్వదేశంలో(బ్రిటన్) ప్రజలకు మరిన్ని ఉద్యోగాలు లభిస్తాయి.' అని ఆయన పేర్కొన్నారు.

## భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం..

### ఈసారి మాకే అనుకూలం: పాకిస్థాన్ రక్షణ మంత్రి

**న్యూఢిల్లీ :** భారత్‌తో యుద్ధం జరిగే అవకాశాలను కొట్టిపారేయలేమని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమకు అనుకూల ఫలితాలు ఉంటాయని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. అయితే, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తాను కోరుకోవడం లేదని ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.ముప్పు పొంచివున్న మాట వాస్తవమని ఆయన అన్నారు. ఒకవేళ యుద్ధం జరిగితే గతంలో కంటే మెరుగైన ఫలితాలు పాకిస్థాన్ సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో ప్రజలంతా ఒకరితో ఒకరు వాదించుకున్నా, విభేదాలు ఉన్నా భారత్‌తో యుద్ధం వస్తే మాత్రం ఐక్యంగా ఉంటామని ఆయన అన్నారు. చరిత్రను పరిశీలిస్తే భారత్ ఎప్పుడూ ఒకే దేశంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు.సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల హెచ్చరించారు. భారత్ పూర్తిగా సన్నద్ధంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో మాదిరి సహనం ఈసారి ప్రదర్శించబోమని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రపంచ పటంలో నిలబడాలంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాలని, లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచి పెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పైవిధంగా ప్రతిస్పందించారు.

## మోత మ్రోగిస్తున్న దీవాళి, వెండి

**ముంబై :** ఖరీదైన లోహాల గురించి ప్రస్తావన వస్తే ముందు వరుసలో ఉంటుంది బంగారం. పైగా ఇటీవల కాలంలో బంగారం ధర అంతకుమించి అనే స్థాయిలో పెరిగిపోతుంది. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియడం లేదు కానీ.. ప్రస్తుతానికి అయితే ధర తారాజువ్వలాగా ఆకాశంలో ప్రయాణం చేస్తోంది. ఒకప్పుడు తులం బంగారం ధర 50 నుంచి 60 వేల మధ్యలో ఉండేది. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా 1,20,000 మార్కును దాటిపోయింది. లక్ష రూపాయలకు తులం అంటేనే చాలామంది నోర్లు వెళ్లబెట్టారు. కానీ ఇప్పుడు లక్ష 50 వేల వరకు వెళ్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొందరేమో ధర తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ ఊగిసలాట మధ్య మరో చర్చ కూడా మొదలైంది.బంగారమే అత్యంత ఖరీదైన లోహం అనుకుంటే.. ఇప్పుడు దానిని మించిపోయేలా ఉంది వెండి. ఒకప్పుడు వెండికి అంతగా డిమాండ్ గా ఉండేది కాదు. కిలో ధర మహా అయితే 20 నుంచి 40 వేల మధ్యలో ఉండేది. కానీ ఇప్పుడు రెండు కిలో ధర లక్ష రూపాయలను మించిపోయింది. అంతేకాదు ధరలో బంగారంతో పోటీపడుతోంది. గడిచిన ఏడాదిలోనే వెండి ధర ఏకంగా 54 శాతం పెరిగింది. పారిశ్రామిక రంగంలో వెండిని విపరీతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో వెండికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది ఇలాగే ఉంటే వెండి కిలో ధర 2 లక్షలకు చేరుకుంటుందని, వచ్చే ఐదేళ్లలో మూడు లక్షల బాగా వెళుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లు కూడా బంగారం పై కంటే వెండి మీద ఎక్కువ పెట్టుబడి పెడుతున్నట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. సౌర విద్యుత్ తయారీలో వెండి కి విపరీతమైన ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లే వెండిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్యానెల్స్ నిర్మాణంలో వెండికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందువల్లే వెండి ధర విపరీతంగా పెరుగుతుంది. వచ్చే మూడు సంవత్సరాలలో బంగారానికి డిమాండ్ తగ్గిపోతుందని.. ఇదే సమయంలో వెండికి గిరాకీ పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.. "ఒకప్పుడు వెండికి అంతగా గిరాకీ ఉండేది కాదు. పారిశ్రామిక అవసరాలు పెరిగిపోయాయి. సౌర విద్యుత్ ఫలకాల తయారీలో వెండి వినియోగం ఎక్కువైంది. అందువల్లే ఈ లోహానికి డిమాండ్ పెరిగింది. భవిష్యత్తు కాలంలో ధర మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని" నిపుణులు పేర్కొంటున్నారు.

## 'అమెరికా' ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?

నవీ ముంబై: 2008 ముంబైలో జరిగిన విధ్వంసకర ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై యుద్ధానికి దిగాలనే ఆలోచన ఉన్నప్పటికీ, అమెరికా ఒత్తిడి వల్ల దాన్ని విరమించుకున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గి పాకిస్తాన్‌పై యుద్ధాన్ని విరమించుకున్నది మీరు కాదా? అంటూ చిదంబరం చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు మోదీ. నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి బుధవారం హాజరైన ప్రధాని మోదీ.. కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఇక్కడ ఎవరి పేరు ప్రస్తావన తేకుండానే కాంగ్రెస్ తీరును తూర్పారబట్టారు. ' 2008లో దేశ వాణిజ్య రాజధాని ముంబైపై ఉగ్రవాదులు భీకర దాడికి దిగితే కాంగ్రెస్ ఏం చేసింది?. వారి బలహీనతను నిరూపించుకుంది. టెర్రరిజం ముందు మోకరిల్లింది' ఇదే విషయాన్ని ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడే చెప్పారు' అంటూ విమర్శలు గుప్పించారు, '26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి. ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు. ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు. మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట. ఇది కదా వేరే దేశ ఒత్తిడికి లొంగడమంటే?' అని మోదీ ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఈ ఏడాది జూలై నెలలో చిదంబరం మాట్లాడుతూ.. 2008లో అంతటి ఉగ్రదాడి జరిగిన దానికి కారణమైన పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఎందుకు వద్దనుకున్నారో చెప్పారు. తాను హోంమంత్రిగా ఉన్న ఆ సమయంలో అమెరికా ఒత్తిడి కారణంగానే దేశంలో అంతటి విధ్వంసాన్ని ఉగ్రవాదులు సృష్టించినా పాక్‌పై యుద్ధాన్ని వద్దనుకున్నామన్నారు ఓ కాంగ్రెస్ నేత. ఇది ఇప్పుడు బీజేపీకి ఆయుధంగా మారింది. చిదంబరం చేసిన వ్యాఖ్యలను సమయం వచ్చినప్పుడల్లా బీజేపీ ఎండగడుతూనే ఉంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించదనేది చిదంబరం వ్యాఖ్యలతో నిరూపితమైందని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ సైతం.. మూడు నెలల క్రితం చిదంబరం వ్యాఖ్యలను లేవనెత్తుతూ కాంగ్రెస్ వైఖరిపై ధ్వజమెత్తారు.

**ల'అమెరికా' ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?**

2008 ముంబైలో జరిగిన విధ్వంసకర ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై యుద్ధానికి దిగాలనే ఆలోచన ఉన్నప్పటికీ, అమెరికా ఒత్తిడి వల్ల దాన్ని విరమించుకున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గి పాకిస్తాన్‌పై యుద్ధాన్ని విరమించుకున్నది మీరు కాదా? అంటూ చిదంబరం చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు మోదీ. నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి బుధవారం(అక్టోబర్ 8) హాజరైన ప్రధాని మోదీ.. కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఇక్కడ ఎవరి పేరు ప్రస్తావన తేకుండానే కాంగ్రెస్ తీరును తూర్పారబట్టారు. ' 2008లో దేశ వాణిజ్య రాజధాని ముంబైపై ఉగ్రవాదులు భీకర దాడికి దిగితే కాంగ్రెస్ ఏం చేసింది?. వారి బలహీనతను నిరూపించుకుంది. టెర్రరిజం ముందు మోకరిల్లింది' ఇదే విషయాన్ని ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడే చెప్పారు' అంటూ విమర్శలు గుప్పించారు, '26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి. ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు. ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు. మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట. ఇది కదా వేరే దేశ ఒత్తిడికి లొంగడమంటే?' అని మోదీ ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఈ ఏడాది జూలై నెలలో చిదంబరం మాట్లాడుతూ.. 2008లో అంతటి ఉగ్రదాడి జరిగిన దానికి కారణమైన పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఎందుకు వద్దనుకున్నారో చెప్పారు. తాను హోంమంత్రిగా ఉన్న ఆ సమయంలో అమెరికా ఒత్తిడి కారణంగానే దేశంలో అంతటి విధ్వంసాన్ని ఉగ్రవాదులు సృష్టించినా పాక్‌పై యుద్ధాన్ని వద్దనుకున్నామన్నారు ఓ కాంగ్రెస్ నేత. ఇది ఇప్పుడు బీజేపీకి ఆయుధంగా మారింది. చిదంబరం చేసిన వ్యాఖ్యలను సమయం వచ్చినప్పుడల్లా బీజేపీ ఎండగడుతూనే ఉంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించదనేది చిదంబరం వ్యాఖ్యలతో నిరూపితమైందని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది.

# జంతు దాడులతో జనం ఇబ్బందులు





**ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):**

యర్రగొండపాలెం మేజర్ పంచాయతీకి కోట్ల రూపాయల నిధుల విడుదల జరుగు తున్నప్పటికి పంచాయితీ తీరు మారడం లేదు పంచాయితీ మౌళీక అంశాలపై చిత్తశుద్ధి కనిపించడం లేదు అధికారులకు మెజర్ పంచాయితీకి వచ్చే నిధుల పై ఉన్న మోజు పంచాయితీ మౌళీక అంశాల పై లేదు అనేది స్పష్టంగా గోచరిస్తా ఉంది. పైగా ఇది నియోజకవర్గ కేంద్రం కూడ పేరుగొప్ప ఊరు దిబ్బ చందంగా యర్రగొండపాలెం పట్టణంలో నిత్యం ప్రజల కళ్ళముందు జరుగుతున్న తంతు ఇదే పట్టణంలోని ప్రధాన రహదారి మార్కాపురం రోడ్డు మొదలు మాచర్ల సెంటర్ వరకు, ఇటు వినుకొండ రోడ్డు అటు కొలుకులరోడ్డు వరకు, నిత్యం కుక్కలు ఉదయం మొదలు అర్ధ రాత్రి వరకు పదుల సంఖ్యలో గుమిగూడి ద్విచక్ర వాహనామీద పయనించే వాహన దారులకు అడ్డ దిడ్డంగా ఉరుకులు పరుగులతో తగులుతూ కింద పడవేస్తు మరి ఆటంకం కలిగిస్తున్నాయి. కిందపడిన వాహన దారులు గాయలయితే ఆసుపత్రికి తగలరానిచోట తగిలి చనిపోతే స్మశానానికి అన్న చందంగా పట్టణ ప్రజల పరిస్థితి దాపురించింది ...,ఇక కోతుల విషయం చెప్పేదేకాదు దౌర్జన్యరహితంగా ఇళ్ళల్లోకి దూరి దాడులు చేస్తూ ఇంట్లోని వస్తువులు ఎత్తుకెళ్లి బజార్లో పడేసిస్తున్న తీరుకు మహిళలకు భయం గొలపక మానదు బహిరం గంగా తమ పరివారంతోకలిసి దిగిపోయి బరితెగింపుగా వీధులలో స్వైరావిహారం చేస్తూ వ్యాపారస్తులను ముప్పు తిప్పలకు గురి చేస్తున్నాయి... ఇక పందులే గుంపులుగా వస్తాయి అనే సినిమా డైలాగును నిజంచేస్తూ వీధుల వెంట బజారు సందులలో గొందులలో తిష్టవేసీ అక్కడే అవాసాలు చేసుకొని తిరుగాడుతూ మెదడు వాపు వ్యాధి దోహద పడేది మేమే అంటూ సవాలును విసురుతు రోడ్లపై ఉరుకులు పరుగులు తీస్తున్నాయి... ఇప్పటికే సీజనల్ వ్యాధులతో పట్టణమంతా వ్యాపించి ఇంటికి ఇద్దరు లెక్క ప్రతి ఒక్కరు ఆసుపత్రుల్లో సిలైన్లతో గడిపిన విషయం తెలిసిందే...... నెలసరి జీతాలకు ఆలవాటు పడిపోయిన అధికారులు ప్రజల జీవితాలపై ప్రజల భద్రతపై వారికి ఏకోశానా చింతన లేదుఅనేది ఇట్టె తెలిసి పోతుంది ,......యర్రగొండపాలెం పట్టణం మెజర్ పంచాయితీ పరిధిలో ఉండి ,కోట్ల రూపాయాల నిధులు విడుధల అయి వస్తున్నప్పటికి కనీస మౌళీక మైన అంశాలపై ఆ నిధులను ఖర్చు చెయక పోవాడం పట్ల ప్రజల ఆరోగ్య భద్రత విషయాలలో స్పందించక పోవాడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శలకు దిగుతున్నారు ......పట్టణ మౌళీక ప్రధానా అంశాలను పట్టించుకోక పోవాడం పై పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చెస్తున్నారు ......... వివిధ రకాలుగా పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే పన్నుల డబ్బులను ప్రజల మౌళీక అంశాలపై ఖర్చు చెయక పోవాడం ఎంటని ప్రజల నుంచి పలువిమర్శలు వినిపిస్తున్నాయి.

# సి బెళగల్ మండలం సర్వ సభ్య సమావేశం






**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):**

కర్నూలు జిల్లామండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన ఎంపీడీఓ రాణెమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల సర్పంచులు ఎంపిటీసీలు పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. మండలంలో గల వివిధ గ్రామాల ప్రజలు పలు సమస్యలపై ఫిర్యాదులు చేయగా వాటిపై చర్చించి పరిష్కరిస్తామని ఉన్నత స్థాయి అధికారులు తెలిపారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖ నుండి ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల గురించి వివరించారు అనంతరం సంగాల గ్రామ సర్పంచ్ హనుమంతు మా గ్రామంలో గల స్మశానాన్ని కొంతమంది రైతులు ఆక్రమించుకున్నారని, ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని స్మశాన వాటిక స్థలాన్ని తిరిగి స్మశాన వాటికకే కేటాయించాలని అధికారులకు తెలియజేశారు. సభ్యులు ఎమ్మిగనూరు నుండి కర్నూలు కి వెళ్లే బస్సులు గాని కర్నూల్ నుండి ఎమ్మిగనూరు కు వెళ్లే బస్సులు గాని వరుసగా ఐదు లేదా ఆరు బస్సులు ఒకేసారి రావడం గానీ పోవడం కానీ జరుగుతున్నందున సమయపాలన పాటించడం లేదని ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ డిపో వారు బస్సు డ్రైవర్లకు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు సమావేశంలో ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు, మరియు కొత్తకోట ఎంపిటిసి మణి మోహన్ రెడ్డి మూడు సంవత్సరాలగా పైప్ లైన్ లీకేజ్ అవుతుంటే ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఎంపిటిసి సభ్యులకు కొన్ని నెలలుగా జీతాలు రావడంలేదని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను మాట్లాడుతూ కోడుమూరు ప్రాజెక్టు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని 0 నుండి 3 సంవత్సరంలలోపు పిల్లలకు బాలింతలకు గర్భవతులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని 0 నుండి 3 సంవత్సరముల లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తెలియజేస్తూ 8వ రాష్ట్రీయ పౌష్టిక మా కార్యక్రమంలో భాగంగా బాలింతలకు గర్భిణీలకు పిల్లల తల్లులకు ప్రభుత్వము అందించే పోషణ ఆహారాన్ని గురించి తెలియజేస్తూ ముఖ్యంగా బాలికలకు బాల్యంలోనే వివాహాలు చేయకూడదు, బాల్య వివాహాలను జరగకుండా అరికట్టేందుకు గ్రామాలలోని అందరూ సహకరించాలని బాలికల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలియజేశారు, ఎక్సైజ్ శాఖ పోలీస్అధికారిణి జయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో ఇతర రాష్ట్రాల తెలంగాణ కర్ణాటక గోవా రాష్ట్రాల మధ్యమును వాడరాదని అక్రమంగాసరఫరా చేయరాదని ఎవరైనా మద్యము అక్రమంగా సరఫరా చేస్తే టోల్ ఫ్రీ నెంబర్14405 కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు,ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బొంతల మునెప్ప, ఎంపీడీవో రాణేమ్మ, ఏవో శ్రీనివాసులు,డిప్యూటీ తాహసిల్దార్ పురుషోత్తముడు, పంచాయతీ రాజ్ ఏఈ ప్రకాష్, విద్యాధికారిని జ్యోతి, వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, వెలుగు ఏపీఎం రమేష్,ఉపాధి హామీ పథకం ఏపీవో రామన్న,మరియు మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, మండలంలో గల వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అవగాహన కార్యక్రమం

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):**



కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలో మహిళ శిశు సంక్షేమ శాఖ కోడుమూరు ప్రాజెక్టు లోని సి.బెళగల్ మండలంలోని సి.బెళగల్ సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికల చదువుపట్ల శ్రద్ధ వహించి చదువుకొని మంచి భవిష్యత్తు లో లక్ష్యం దిశగా చదువుకోవాలన్నారు అలాగే బాలికలు కౌమార దశలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ సమాజంలో మంచి అలవాట్లు క్రమశిక్షణతో చదివి దుర్ వ్యసనాలకు లోను కాకుండా ప్రేమ పేరుతో వంచనకు గురి కాకుండా తల్లిదండ్రులు గురువులు చెప్పిన విద్యను అభ్యసిస్తూ సమాజంలో కిడ్నాప్లకు గురి కాకుండా ధైర్యంగా జీవించాలని ముఖ్యముగా కౌమార దశలో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత శారీరక పరిశుభ్రత పాటించాలన్నారు మరియు ఆహారం తీసుకునే క్రమంలో పోషణ విలువలు గల ఆహారమును మరియు పండ్లు కూరగాయలు తీసుకోవాలని వివరించారు, అనంతరం బాలికలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి కార్యకర్తలు మహేశ్వరి రాధమ్మ దస్తగీర్ అమ్మ మరియమ్మ పాల్గొన్నారు.

## కృష్ణ దొడ్డి ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేసిన కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి

**కర్నూలు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):**




కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలోని గుండ్రేవుల గ్రామంలో ఉన్న తుంగభద్ర నది తీరాన గల కృష్ణ దొడ్డి ఎత్తిపోతల పథకం యొక్క సాగునీటిని దిగువకు మళ్ళించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలకారు గంగమ్మకు జల హారతి ఇచ్చి ఎత్తిపోతల పథకం యొక్క మోటార్ల స్విచ్ ను ఆన్ చేసి నీటిని పొలాలకు మళ్ళించారు. ఈ పథకం ద్వారా 4020 ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బోగ్గుల దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమానికి, ఇరిగేషన్ అధికారులు ఏ.ఇ సూర్య ప్రకాష్ రావు, డి.ఇ సుబ్బారాయుడు, మండల ఎంపీడీఓ రాణెమ్మ, తహసీల్దార్ వెంకటలక్ష్మి,మండల సర్వేయర్ నాగభూషణం,అర్.ఐ తరుణ్,నీటి సంఘం సభ్యులు,మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగల్ విండో అధ్యక్షులు చిన్న తిమ్మప్ప,పోలకల్ అమర్నాథ్ పి భీమన్న,ఎంపిటీసీ ఈరన్న గౌడ్ బాలాజీ ధనుంజయ బురాన్ దొడ్డి నుండి డిష్ వెంకటేష్,, పలుకుదొడ్డి నుండి రామభూపాల్ రెడ్డి, మూలింటి రాజు, మద్దిలేటి, జనసేన బాలచంద్ర, హనుమంతు గౌడ్, నీటి సంఘం సభ్యులు కల్లపారి వాసు ,చిన్న రంగన్న ,ఏసన్న కంపదాహాల్ యాకోబు, తిమ్మం దొడ్డి సూరి,ఈర్లదిన్నె శీను తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఆదాయ వనరులపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమం

**తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):**




మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ సహాయకులు,డిజిటల్ సహాయకులకు స్వయం ఆదాయ వనరుల అంశంపై రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఇందులో భాగంగా ప్రత్యక్షంగా వంద మందికి, పరోక్షంగా వంద మందికి ఇతర ఆదాయ వనరులు సమకూర్చుకొనుటకు సర్పంచులకు ,సెక్రటరీలకు ఇంజనీరింగ్ ,డిజిటల్ సహాయకులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో జి.భార్గవ్ సత్యం, ఇంచార్జ్ ఎంపీడీవో రవీంద్రనాథ్ పాల్గొనడం జరిగింది.

## అద్భుత చిత్రాలు.. చిత్రీకరిస్తున్న సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉరుకుందు

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):**



కర్నూలు జిల్లా సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి ఉరుకుందు చిత్రలేఖనంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నాడు. శివ, రామ, హనుమ, వినాయక దేవుళ్లతో పాటు సినిమా హీరోలు, స్వాతంత్ర్య సమరయోధుల గాంధీ ,అంబేద్కర్ చిత్రాలనుకూడా అతను సులభంగా గీస్తున్నాడు. ఈ విద్యార్థిది ఎమ్మిగనూరు మండలం కల్లుగొట్ల గ్రామం. ఉరుకుందు ప్రతిభను గుర్తించిన ప్రధానోపాధ్యా యురాలు నాగలక్ష్మి, ఆ విద్యార్థికి కావలసిన కలర్ స్కెచ్ పెన్నులు ఉచితంగా అందజేశారు, ఒకేషనల్ టీచర్ వింధ్యా రాణి అతనికి చిత్రలేఖనం స్కిల్ నైపుణ్యానికి తోడ్పాటు అందించారు.

## పారిశుద్ధ్య కార్యక్రమంలో డ్రోన్ల సంస్కృతికి శ్రీ కారం

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ):**



తన ప్రతి చర్యలు ఒక నూతనత్వాన్ని ఆవిష్కరించే శాసనసభ్యులు రోషన్ కుమార్ ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల్లో వినూతనంగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ డ్రోన్ ల సంస్కృతికి శ్రీకారం చుట్టారు. జనావాసాల మధ్య పేరుకుపోయిన చెత్త దుర్గంధం నిర్మూలన చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవాలనే ఆలోచనతో తొలిసారిగా జంగారెడ్డిగూడెంలో డ్రోన్లను ఉపయోగించే నూతన ఒరవడికి నాంది పలికారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో బుధవారం రోజులను ఉపయోగించి చెత్తా,చెదారంపై క్రిమిసంహారక మందులు పిచికారి చేయించడంతో పాటు దుర్గంధం వెదజల్లే ప్రాంతంలో సువాసనలను పిచికారీ చేసే నూతన వరవడికి నాంది పలికి అందరి మన్ననలను పొందిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్

# డిజిటల్ బుక్ మరియు క్యూఆర్ కోడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):

మన వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మన బద్వేల్ ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి సార్ మరియు మన బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సదా మేడం గారి పిలుపుమేరకు గోపవరం మండలం బేతాయపల్లి పంచాయతీ పి పి కుంట నందు మండల కన్వీనర్ చల్లా రవి చంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ మరియు క్యూఆర్ కోడ్ ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మన బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి సార్ మరియు మన బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా మేడం మరియు నియోజకవర్గ బూత్ కన్వీనర్ రమణారెడ్డి సార్ గోపవరం మండలం వైసీపీ కన్వీనర్ చల్లా రవిచంద్ర రెడ్డి జిల్లా నియోజకవర్గ అడ్వైజర్ కమిటీ జి హరికృష్ణ రెడ్డి డీసీ వెంకటసుబ్బారెడ్డి ఎం నరసింహారెడ్డి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దాసరి పుల్లయ్య రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గోపవరం మల్లికార్జున్ రెడ్డి



బేతాయపల్లి సర్పంచ్ వెంకటేష్ ఎక్స్ ఎంపిటిసి పి సాంబశివారెడ్డి బూత్ కన్వీనర్ ఏ శివారెడ్డి సి సుందర్ రామిరెడ్డి సర్పంచ్ ఎన్ నాగేంద్ర జిల్లా ఎస్సీ సెల్ కమిటీ నంబర్ కే తిరుపాల్ మాజీ సర్పంచ్ టి వెంకటసుబ్బయ్య వైసీపీ దళిత సీనియర్ నాయకులు ఎన్ సుబ్బరాయుడు వైసిపి నాయకులు కే వెంకటేశ్వర్ రెడ్డి జి వెంకట్ రెడ్డి సునీల్ చెన్నకేశవ ఓబులేసు తదితరులు కార్యక్రమంలో పాల్గొని డిజిటల్ బుక్ ప్రారంభించడం జరిగింది...

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అధ్యక్షుడి హెూదాలో ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా జంగారెడ్డిగూడెం వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుదామని చింతలపూడి ఎమ్మెల్యే అన్నారు. బుధవారం జరిగిన జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి హెూదాలో కమిటీ సభ్యులతో కలసి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. అభివృద్ధి కమిటీ సమావేశం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారన్నారు. ఇక్కడి పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి అంటే రోగులకు ధైర్యం, నమ్మకం భరోసా కలిగేలా సేవలు అందేలా చూడాలన్నారు.



రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించాలన్నారు. వైద్య పరీక్షల నిర్వహణపై ఆయన ఆరా తీశారు. పరిశుభ్రత,పారిశుధ్యం మెరుగణకు మరింత చర్యలు చేపట్టాలన్నారు అనంతరం సానిటేషన్ కార్మికులతో వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

# ఎమ్మెల్యే చొరవతో శ్రీ సత్య సాయి బాబా మంచినేటి కార్మికులకు పాత బకాయిలు విడుదల



పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):

సంవత్సర కాలంగా బకాయిలుగా ఉన్న శ్రీ సత్య సాయి బాబా మంచినీటి పథకం కార్మికుల వేతనాలు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో విడుదలయ్యాయి. దాదాపు పదినెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు, ఎమ్మెల్యే కృషితో ప్రభుత్వం స్పందించి, వేతనాలు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ పరిణామంతో కార్మికులలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా మంచినీటి పథకం కార్మికులు మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయానికి వెళ్ళి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు మద్దతు ఇచ్చినందుకు ఎమ్మెల్యే ప్రశంసించారు. కార్మికుల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందన చూపుతూ, వారి హక్కులు కాపాడటంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయం వల్ల కార్మిక కుటుంబాలకు కొంత ఉపశమనం కలిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా, పోలవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తాగునీటి సదుపాయాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, గతంలో నిలిచిపోయిన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హామీ ఇచ్చారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీఐ క్రాంతి కుమార్, ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.సీఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటి రవాణా, విక్రయం, వినియోగం చట్టపరమైన నేరమని, పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో "నషా ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించి, వాటికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. సీఐ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు మెదడు, మానసిక ఆరోగ్యం, శరీర




అవయవాలను దెబ్బతీస్తాయని, వాటికి బానిసలైనవారు నేరాలకు పాల్పడి భవిష్యత్తు నాశనం చేసుకుంటారని చెప్పారు.మాదకద్రవ్యాలపై సమాచారం ఇవ్వాలనుకుంటే టోల్‌ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అలాగే, సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే 1930 నంబరుకు సమాచారమివ్వాలని సూచించారు.

## మృతి చెందిన అంగన్వాడీ వర్కర్ దహన సంస్కారాలకు 15000 అందించిన సూపర్వైజర్ పుష్ప

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



హ ఉలిగి గ్రామ అంగన్వాడి వర్కర్ రమాదేవి అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట సిడిపిఓ శ్రీదేవి ఆమె దహన సంస్కారాలకు పదిహేను వేల రూపాయలను సూపర్వైజర్ పుష్ప ద్వారా ఆమె భర్తకు అందజేశారు

## మాతృమూర్తి సుశీలమ్మ పార్థివ దేహానికి నివాళులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్

తొట్టంబేడు,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



మండలంలోని చోడవరం గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జ్ తాతయ్య మాతృమూర్తి సుశీలమ్మ అనారోగ్య కారణాల రీత్యా మరణించడం జరిగింది.ఆమె మరణ వార్త తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డి రావిళ్ల. మునిరాజునాయుడు చోడవరం గ్రామం చేరుకుని సుశీలమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఆ కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు సురేంద్ర యాదవ్, రంగినేని చెంచయ్య నాయుడు మాజీ సర్పంచ్ ఎర్రయ్య,పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డాడు అధిష్టానం గుర్తించింది.

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):



టిడిపి మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కృషిచేసి నందుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం సింగిల్ విండో అధ్యక్షులుగా నియామకం చేయడం శుభ పరిమాణమని రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ

మీ
టిడిపి మండల మాజీ కన్వీనర్
మామిడి సుబ్బారెడ్డి
మామిడి వెంకటరమణ రెడ్డి మూలపల్లె

## వృద్ధుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపేట వేస్తోంది

**ఎమ్మెల్యే రోషన్ కుమార్**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



వృద్ధులు సమాజంలో మార్గ దర్శకులు అని చింతలపూడి ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ లో ప్రపంచ వృద్ధాప్య దినోత్సవము ను పురస్కరించుకొని జరిగిన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధులు విజ్ఞాన గనులనీ వారి జీవితంలో అనేక అనుభవాలు , ప్రావీణ్యాలు కలిగి ఉంటారని వారీ అనుభవాలను నేటి యువత వినియోగించుకుని భవిష్యత్తులో ఉన్నతమైన జీవిత విధానాలతో ముందుకు సాగాలని కోరారు.బాపూజీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించబడటం అభినందనీయమన్నారు. అనంతరం రోటరీ క్లబ్ నిర్వాహకులకు సన్మానం చేసి గౌరవించారు, ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజెన్స్ పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం–మున్సిపాలిటీ దగ్గర నుంచి శ్రీనివాసపురం జంక్షన్ వరకు బీటీ రోడ్డు పనులకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని లక్ష్మీనారాయణ థియేటర్ దగ్గర నుంచి పూరపాలక సంఘం నిధులు నుంచి ఏరియా ఆసుపత్రి మీదుగా శ్రీనివాసపురం జంక్షన్ వరకు మున్సిపాలిటీ నిధుల నుంచి రూ. కోటి 40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. పది కాలాల పాటు దృఢంగా ఉండే విధంగా నాణ్యతా ప్రమాణాలతో రహదారి నిర్మించాలన్నారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే పలు రహదారుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామన్నారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీ సభ్యులు, కమీషనర్, ఆడపడుచు లు పాల్గొన్నారు.

## బుక్కే విజయ్ కుమార్ కు - శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):



ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫర్ ఎ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే. విజయ్ కుమార్ నాయక్, నియమితు లైన సందర్భంగా విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం నాయకులు శాలవా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో మరిన్ని పదవులు చేపట్టి మరిన్ని వ్యాపారాలు చేసి అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు, మాజీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ యం.ధారు నాయక్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్, టిడిపి నియోజవర్గం అరకు ఇంచార్జ్ సీవేరి దొన్ను దొర, జి. సి. సి. కార్పొరేషన్ చైర్మన్ విశాఖపట్నం సౌత్ టిడిపి పార్టీ పరిశీలకులు ఎంవీవీ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి, ఏ. వి. ఎస్. ఏ. పి. ఎస్. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కే. మనోహర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణుల వారోత్సవాలు

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య(శుభోదయం న్యూస్):



ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని బొమ్మలాపురం గ్రామంలో వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా డిప్యూటీ ఆర్ వో చెన్నయ్య మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతలో వన్యప్రాణులు ముఖ్య భూమిక పోషిస్తాయి. వాటిని రక్షించుకోవడం ద్వారా పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోగలం. జీవవైవిధ్యం దెబ్బతింటే మనిషి ఉనికికే ప్రమాదంగా మారుతుంది. అడవులను కాపాడుకుంటే సకాలంలో వర్షాలు పడతాయని తెలియజేశారు. అనంతరం మంజు భార్గవి కళాజాత బృందం ఆట పాటలతో ప్రజలకు వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రభు కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ గంగాధర రావు, విశాఖ బాబు,అబ్దుల్ జబ్బార్, కృష్ణవేణి,ప్రొటెక్షన్ వాచర్స్, ప్రజలు పాల్గొన్నారు.

# 4 కోట్ల 22 లక్షల వ్యయంతో ఆర్ బి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిర్రి







పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):

టి.నరసాపురం మండలం బొర్రంపాలెం నుండి రావికంపాడు వరకు రూ.4 కోట్ల 22 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబడనున్న ఆర్ బి రోడ్డుకు శంకుస్థాపన చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు మెరుగుపడితే ప్రజల ఆర్థికాభివృద్ధి, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి దారితీస్తుందని, రాబోయే నెలల్లో ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కట్టుబడి ఉందని, అభివృద్ధి పథకాల అమలులో ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.నరసాపురం మండల అధ్యక్షులు అడప నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు హరిబాబు, టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి, నాయకులు కంపసాటి రమేష్, నాలి చక్రవర్తి తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో వేసిన వెంచర్ కు నోటీసులు








## డి.ఎల్.డి.వో కార్యాలయానికి పక్కనే వెలసిన అక్రమ వెంచర్

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):

మండలంలో గత వైసిపి ప్రభుత్వంలో భారీగా అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి.మండలంలోని శివనాథపాలెం, రామచంద్రాపు రం,కన్నలి,సింగమాల, బసవయ్య పాలెం,తొట్టంబేడు పంచాయతీలలో ప్రభుత్వ భూములను గ్రామ కంఠాలుగా మార్పులు చేర్పులు చేసి, ఫ్రీ హోల్డ్ భూములను సైతం వెంచర్ల ఏర్పాటు చేసి, వ్యవసాయ భూములను ల్యాండ్ కన్వర్షన్ చేయకుండానే అక్రమ వెంచర్లను వేయడం జరిగింది. ఇవన్నీ గత వైఎస్ ఆర్సిపి ప్రభుత్వంలో తొట్టంబేడు ఇన్చార్జి తాహసిల్దారుగా పనిచేస్తున్నటువంటి ఎర్రమరెడ్డి.సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రికార్డులను తారుమారు చేయడం జరిగిందని మండలంలో విమర్శలు ఉన్నాయి.ఇందులో భాగంగా తొట్టంబేడు రెవెన్యూ పరిధిలో గ్రామ లెక్కల దాఖలలో సర్వేనెంబర్ 269/4 నందు బీడీ కాలనీ వద్ద 1.50 ఎకరముల విస్తీర్ణంలో సుచిత్ర గార్డెన్ అను పేరిట అనధికారికంగా వేసిన లే-అవుట్ ను తొలగించ వలసిందిగా మండల ఇన్చార్జిఒపిఆర్డి, తొట్టంబేడు పంచాయతీ సెక్రెటరీ భార్గవ్ నోటీసులు అందజేశారు. కొసమెరుపు ఏమిటంటే గత ప్రభుత్వంలో ఈ సుచిత్ర గార్డెన్ ప్రధాన ద్వారము బ్లూ రంగును వేశారు.అయితే కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రధాన ద్వారాన్ని పసుపు రంగు మార్చడం జరిగింది. పెద్ద పెద్ద బండ రాళ్లు,కొండ గుట్టలు క్వారీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఉన్న ప్రదేశంలో పైన బండరాళ్ళను మాత్రమే తొలగించి ఎర్ర మట్టి గ్రావెల్ తో చదును చేసి పైపైన మెరుగులు వేసి తారు రోడ్లు, అందమైన విద్యుత్ దీపాలు అలంకరించి ఈ సుచిత్ర వెంచర్ ను మెరుగుల దిద్దడం జరిగింది. అయితే ఈ వెంచర్లో ఫ్లాట్ కొన్న వాళ్ళ పరిస్థితి ఏంటి అనేది సందిగ్ధంలో పడింది. కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి అవినీతికి అక్రమాలకు తావివ్వ కుండా అడ్డుకట్ట వేస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో ఈ తాహసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోతున్న సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# కార్పొరేట్ బార్బర్ షాపులపై చర్యలు తీసుకోండి బెలగంటి లక్ష్మీనారాయణ

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

కార్పొరేట్ బార్బర్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సవర వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ మంత్రి సబితాకు విన్నవించారు మంగళవారం గుత్తికి వచ్చిన మంత్రికి పత్రాన్ని ఆయన అందజేశారు ఈ సందర్భంగా బెలగంటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ని కలిసి సాంప్రదాయ క్షవర వృత్తిని కాపాడాలని విన్నవించుచున్న ఆంధ్రప్రదేశ్ క్షవర వృత్తిదారుల సంఘం గుంటకల్ పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ గుంటకల్ పట్టణంలో కార్పొరేట్ మంగళ షాపులు ఏర్పడ్డాయి దీనివలన మంగలి కులంలో పుట్టి మంగలి వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మేము వీధిన పడుతున్న పరిస్థితి ఉంది మేము ఉన్నత చదువులు చదివి కూడా బతుకుతెరువుకు ఎటువంటి ఉపాధి అవకాశాలు గుంతకల్ పట్టణంలో లేకపోవడం వలన మా పెద్దలు నేర్పించిన వృత్తిని నమ్ముకొని మా కుటుంబాలను పోషించుకుంటున్నాను .ఈమధ్యకాలంలో మా వృత్తిలోకి



కార్పొరేట్ శక్తులు వచ్చాయి వీరందరూ కూడా ఇతర కులాలు ఇతర మతాలకు సంబంధించిన వారు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి షాపుల్లో పని చేస్తున్నారు.కావున గుంతకల్ పట్టణ చాలా చిన్నది ఎటువంటి పరిశ్రమలు లేవు. మేము బ్రతకడమే కష్టంగా ఉన్నది. కార్పొరేట్ షాపులకు దీటుగా మేము పోటీ పడలేము కావున మా మీద దయ ఉంచి కార్పొరేట్ మంగళ షాపులనుతొలగించి .సాంప్రదాయ మంగళ వృత్తిని కాపాడాలని విన్నవించడం జరిగింది దీనికి స్పందించి కార్పొరేట్ సెలూన్ షాపులు తొలగించే విధంగా ముఖ్యమంత్రి తో చర్చిస్తామని అన్నారు

# లింగసముద్రం మండలంలోని రాళ్లపాడు రోల్లపాడు మంచినీటి సరఫరా అంతరాయం

లింగసముద్రం, కె సురేష్ (శుభోదయం న్యూస్ ):

లింగసముద్రం మండలంలోని రాళ్లపాడు -రోళ్ళపాడు సమగ్ర రక్షిత మంచినీటి పథకములకు సంబంధించిన ఫిల్టర్స్ బెడ్స్ మరియు ప్లాంట్ మరమ్మతులు చేయుటకు 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు మంచినీటి సరఫరా తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నామని లింగసముద్రం మరియు వలేటివారిపాలెం ప్రజలు ఈ విషయంను గమనించాలని లింగసముద్రం మండలం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియజేశారు.

## సింగిల్విండో అధ్యక్షులుగా దశరద రామానాయుడు నియామకం.

సిద్ధపటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):



సిద్దవటం మండలం సింగిల్విండో అధ్యక్షులుగా దశరద రామానాయుడు నియామకం అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నామినేటెడ్ పదవుల్లో భాగంగా కమ్మపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దశరద రామానాయుడిని సింగిల్విండో అధ్యక్షునిగా నియమించడం పట్ల టీడీపి అధ్యక్షులు, చంద్రబాబు నాయుడు గారికి, మరియు లోకేష్ బాబు గారికి అభినందనలు తెలియజేస్తున్నాము, అదేవిధంగా కడితం, రామమోహన్ నాయుడు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అధికార ప్రతినిధి, మాచుపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, మాచుపల్లి మాజీ సింగల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, మాచుపల్లి సర్పంచ్, ప్రతినిధి మల్లు భాస్కర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్,దారపునేని దశరథరామానాయుడు కు సింగిల్ విండో అధ్యక్షులుగా నియామకం కావడంతో హర్షం వ్యక్తం చేశారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు( శుభోదయం న్యూస్):




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడికి ప్రయత్నించిన న్యాయవాది నీ కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ పట్టణ ఇంచార్జ్ బైనేని శ్రీనివాస్ రాజు డిమాండ్ చేశారు బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేంత రీతిలో న్యాయవాది ప్రవర్తించాడని ఇది దేశ చరిత్రలోనే మాయని మచ్చని అన్నారు మతోన్మాద మూకలు మత చాందసవాదులతో మమేకమై మతమే ప్రధానంగా భావిస్తూ ఇలాంటి వాటికి పాల్పడడం ప్రజాస్వామ్ ఉనికికే ప్రమాదం అని హెచ్చరించారు అతని న్యాయవాది పట్టాను రద్దుచేసి ఏ కోర్టులో అతని వాదించుకోకుండా జీవితకాలం సస్పెన్షన్ విధించాలన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు జామిని పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష్ణ పట్టణ ఇన్చార్జిలు సుధాకర్ విల్సన్ బాబు పట్టణ ఉపాధ్యక్షురాలు వడ్ల సజీతా బేగం సీనియర్ నాయకులు మల్లికార్జున జయమ్మ పాల్గొన్నారు

## సూర్యశ్రీ ట్రస్ట్ చే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

ఒంగోలు, (శుభోదయం న్యూస్):




సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు ప్రకాశం కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ అందించడం జరిగింది. సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన మంచినీరు అందించుటకు ట్రస్టు ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు ఈ పాఠశాలకు అవసరమైన మరుగుదొడ్లు నిర్మాణానికి కరెంటు ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ చాపల వంశీకృష్ణ డాక్టర్ శాంత కుమారి మాట్లాడుతూ సూర్యశ్రీ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఈరోజు ఈ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులకు కలుషిత నీటి ద్వారా వ్యాధులు రాకుండా మంచినీరు అందించారు అని మానవత్వంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ట్రస్ట్ వారికి అభినందనలు తెలిపారు. ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ మినరల్ వాటర్ ప్లాంట్ కు 47 వేల రూపాయలు ఖర్చయిందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎవరైనా నిస్సయిలైన పేదలకు మా ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారపి ఎస్ బ్రదర్స్ రెడీమేడ్ షోరూం పవన్ సాయి విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ జనసేవ శ్రీనివాస్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందులు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో దొంగలు పడ్డారు....?

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన జమాయిల్ దొంగతనం**

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):






మండలంలోని జీలుగుమిల్లి అటవీ అభివృద్ధి సంస్థకు చెందిన జామాయిల్ ప్లాంటేషన్ లో జామాయిల్ బాదులు అక్రమంగా నరికి దుండగులు తరలించకపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ప్రకారం సంభాషణ అటవీ అభివృద్ధి సంస్థకు చెందిన పాలచర్ల రాజవరం గ్రామ సమీపంలో 56 హెక్టార్లలో ఉన్న జామాయిల్ ప్లాంటేషన్ లో గత పది రోజుల క్రితం పెద్ద మొత్తంలో జామాయిల్ బాదులు కొంతమంది అక్రమార్కులు నరికి తరలించకపోయినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఇలా కొన్నిచోట్ల నరికిన జామాయిల్ మొదళ్ళ పై అడవి అభివృద్ధి సంస్థ సిబ్బంది నంబర్ రింగ్ ఇచ్చారు. ఇంత పెద్ద మొత్తంలో జామాయిల్ నరికి వేతకు గురికావడం చర్చనీయంశంగా మారింది. ఈ విషయంపై డిపిఎం రెహమాన్ ను వివరణ కోరగా ప్లాంటేషన్ జామాయిల్ అక్రమ నరికివేత వాస్తవం కాదని, అవి పాతవి అని తెలిపారు. ఈ మధ్యకాలంలో 20 చెట్లు నరికివేతకు గురయ్యాయని, వీటిని ఎవరు నరికారో, గుర్తించి వారిని పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు వ్యవసాయ భూములు ఇవ్వాలి

**రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):



బి కోడూర్ మండల పరిధిలో నివాసముంటున్న పేద దివ్యాంగులందరికీ మండల కేంద్రంలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు వ్యవసాయ భూములు ఇవ్వాలని స్థానిక డిప్యూటీ తాసిల్దారు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి కోడూరు మండల కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదురుగా దివ్యాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడినటువంటి దివ్యాంగులకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని మండల కేంద్రంలో దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులకు ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంలో స్థానిక సమస్యల మీద మాట్లాడుతూ కేవలం పెన్షన్ తప్ప ఏ ఆధారం లేనటువంటి దివ్యాంగులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన అన్నారు నిరుద్యోగులుగా ఉన్నటువంటి దివ్యాంగ మహిళలకు పురుషులకు స్వయం ఉపాధి లేక అలాగే ఉద్యోగ అవకాశాలు లేక సమాజంలో వెనుక బడిపోతున్నారన్నారు. ఉన్న పెన్షన్ తొలగించటం సదరం సర్టిఫికెట్లలో వచ్చినటువంటి వైకల్య శాతాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి అనర్హులుగా ఉన్న వారిని మాత్రమే గుర్తించి తొలగించాలని అన్నారు అంతేగాని అందరినీ తొలగించాలని ప్రయత్నం విరమించుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులను చేర్చి వారి ఎంపిక చేసుకున్న పనిని వారు చేయగలిగే పనిని అప్పగించాలని వారిని ప్రభుత్వం ఆ విధంగా గుర్తించాలని తెలిపారు. వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి ఆర్థికంగా రుణ సదుపాయాలను కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కి తెలిపారు. సమాజంలోనూ కుటుంబంలోనూ దివ్యాంగులకు ఎటు వంటి సహకారం సహాయం అందించకుంటే వారిని అణిచివేయటమే అవుతుందని దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకునే లా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్టీఆర్ గృహాలలో దివ్యాంగులకు మొదట ప్రాధాన్యతగా గుర్తించి వారికి ఇల్లులు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దివ్యాంగుల ఐక్య పోరాటాలు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు. బద్వేల్ ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, ఆహ్వానితులు గంగనపల్లి మురళి, సంఘం సభ్యులు జి దేవా, మండలం మహిళా కన్వీనర్ ఓబులమ్మ కోకన్వీనర్ రమణమ్మ ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలి







**జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్**

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయం మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ అగ్రికల్చర్ డివిజన్ వైస్ ప్రకృతి వ్యవసాయంలో అమలవుతున్న ఏటీఎం ఏ గ్రేడ్ పంటల నమూనాలు, పీఎండిఎస్ బయో రిసోర్స్ సెంటర్స్ మరియు వరిలో ఆరుతడి పంటలు అమలు విధానం పై సమీక్షించారు. ప్రతి ఒక్క ప్రకృతి వ్యవసాయ రైతును కూడా ఈ పంట లో నమోదు నమోదయ్యి విధంగా సిబ్బంది అంద రూ ఆర్ ఎస్ కె అసిస్టెంట్స్ తో సమన్వయం చేసుకొని పని చేయాలని తెలియజేశారు.రాబోయే రబీ పంట సీజన్ కుదృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలియజేశారు. అదేవిధంగా సిబ్బంది అందరూ రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పంట రైతులకు చీడపీడల నివారణ పై తగు సూచనలు సలహాలు అందజేయాలని, తెలియజేశారు. రాబోవు రోజుల్లో ప్రకృతి వ్యవసాయం మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్క రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గిచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలియజేశారు. అలాగే 6ప్రగతి కనబరచిన సిబ్బందిని మెరుగుపరచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ కృతి వ్యవసాయం, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్, అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించాలి

**వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రారెడ్డి**

ఒంగోలు, (శుభోదయం న్యూస్):



మానవతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కేంద్ర నియంత్రణ కమిటీ చైర్మన్ ఎన్. రామచంద్రారెడ్డి ఈరోజు ఒంగోలు వచ్చిన సందర్భంగా మానవత సేవా సంస్థ ఒంగోలు శాఖ ఆధ్వర్యంలో ఒంగోలు అంజయ్య రోడ్డు బీసీ భవన్ నందు జరిగిన సభకు మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవతా సేవ సంస్థ కార్యక్రమాలు విస్తరించాలని సభ్యత్వం ఎక్కువ మందిలో చేర్పించి సేవా కార్యక్రమాలు చేయాలని మరణించిన వారికి ఉచిత మార్చురీ బాక్సులు అంతిమ వాహనం ఏర్పాటు చేయాలని మరణించిన పేదలకు మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించి వారికి సహాయపడాలని తెలిపారు మానవతా సభ్యులకు అనారోగ్యంతో ఉన్న వారికి వైద్య ఖర్చులకు సహాయ పాడాలని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి పేదలు నివసించే ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు . ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ సెంట్రల్ కమిటీ డైరెక్టర్ ఆర్. గోపి. సుబ్బిరెడ్డి ఒమేగా రామిరెడ్డి. సెంట్రల్ కమిటీ కన్వీనర్ సోమిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. మానవతా సేవా సంస్థ ఒంగోలు శాఖకు మార్చురీ బాక్సులు అందించి ఆర్థికంగా సహకరించిన కనకదుర్గమ్మ నాగలక్ష్మి ఇంటికి వెళ్లి వారిని రామచంద్ర రెడ్డి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు శరభలింగాచారి వడ్డేంపూడి సుజాత రావు. మోటుపల్లి వెంకటేశ్వర్లు (చౌదరి) వెంకట్ రెడ్డి దన్నారపు మస్తానావు తదితరులు పాల్గొన్నారు.

## తాతయ్య తల్లి భౌతికాయానికి నివాళులర్పించిన గాలి మురళినాయుడు

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



మండలంలోని చోడవరం గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ తాతయ్య తల్లి సుశీలమ్మ ఆకస్మికంగా మరణించడంతో వారి స్వగృహమానికి వెళ్లి ఆమె బౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తొట్టంబేడు మండలం మాజీ అధ్యక్షులు గాలి.మురళినాయుడు ఆయన మాట్లాడుతూ మీ కుటుంబాన్ని అన్ని విధాల మన ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఆదుకుంటారని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సురేంద్ర యాదవ్,తాతయ్య ,మాజీ సర్పంచ్ ఎర్రయ్య, కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఫిన్‌ఫ్లూయెన్సర్ కంటెంట్‌ను ట్రాక్ చేసేందుకు ఏఐ టూల్ తీసుకొస్తున్న సెబీ




స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చట్టవిరుద్ధమైన లేదా తప్పుదారి పట్టించే యాడ్స్, సోషల్ మీడియా కంటెంట్‌ను గుర్తించి సమీక్షించడానికి కృత్రిమ మేధస్సు(ఏఐ)తో కూడిన వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దీనికి రెగ్యులేటరీ ఏఐ-డ్రైవెన్ అడ్వర్టైజ్‌మెంట్ రివ్యూయర్ (రా(ఏఐ)డార్) అనే పేరు పెట్టింది. ఈ టూల్ ఆన్‌లైన్‌లో పెట్టుబడుల గురించి ఉండే అన్ని రకాల కంటెంట్‌ను పరిశీలిస్తుంది. వాటిలో తప్పుడు, ప్రమాదకరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను తక్షణం కనిపెడుతుంది. ఇటీవల సెబీ ట్రేడింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి, ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) పత్రాలను ప్రాసెస్ చేయడానికి, మార్కెట్ తీరును విశ్లేషించడానికి, పెట్టుబడుల సలహాదారులు, పరిశోధన విశ్లేషకులను పరిశీలించడానికి ఇన్-హౌస్ ఏఐ సాధనాల వినియోగాన్ని క్రమంగా విస్తరిస్తోంది. ఇటీవల, సెబీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఇప్పటికే 1,00,000 కంటే ఎక్కువ అనుమానాస్పద పోస్ట్‌లను కనిపెట్టింది. వాటిని తొలగించడానికి మెటా, గూగుల్ వంటి కంపెనీలతో సెబీ కలిసి పనిచేస్తోంది. రా(ఏఐ)డార్‌తో సెబీ తప్పుదోవ పట్టించే పోస్ట్‌లను వేగంగా పట్టుకోవాలని, తప్పుడు హామీ లేదా చెడు సలహాల ద్వారా తప్పుదారి పట్టకుండా సాధారణ పెట్టుబడిదారులను రక్షించాలని ఆశిస్తోంది.

## ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్ పరిధిలోకి కేంద్ర, రాష్ట్ర సహకార బ్యాంకులు




రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు ఈ ఏడాది నవంబర్ 1 నుంచి అంబుడ్స్‌మన్ పథకం పరిధిలోకి వస్తాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మంగళవారం వెల్లడించింది.దీంతో ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ పథకం కిందకు కమర్షియల్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు, షెడ్యూల్డ్ ప్రైమరీ (పట్టణ) సహకార బ్యాంకులు, రూ. 50 కోట్ల డిపాజిట్ పరిమాణం కలిగిన నాన్-షెడ్యూల్డ్ ప్రైమరీ (పట్టణ) సహకార బ్యాంకులు వస్తాయి. హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు తప్ప అన్ని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు) ఈ పథకంలో చేరతాయి. వారు కస్టమర్ల నుంచి డిపాజిట్లు స్వీకరించేందుకు, కస్టమర్ ఇంటర్‌ఫేస్‌కు అర్హత పొందుతాయి. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు కూడా అంబుడ్స్‌మన్ కిందకు వస్తాయి. వీటిని అంబుడ్స్‌మన్ పథకం పరిధిలోకి తీసుకురావడం ద్వారా వినియోగదారులకు ఎక్కువ రక్షణ లభిస్తుంది. దీనికి ముందు, అనేక సహకార బ్యాంకులు ఆర్‌బీఐ ఫిర్యాదుల పథకం కిందకు చేరలేదు. కొన్ని సంస్థలు పాక్షికంగా మాత్రమే కవర్ అయ్యాయి. తాజా మార్పుతో ఎక్కువ మంది కస్టమర్‌లు తమ బ్యాంకు నుంచి ఏవైనా లోపాలు, సేవలు లభించకపోతే పరిష్కారం, పరిహారం కోరే అవకాశాన్ని పొందుతారు. తద్వారా బ్యాంకులు మరింత జవాబుదారీని కలిగి ఉంటాయి.

## అమెరికాలో 'క్లచ్ చెస్' రణరంగం

అమెరికాలో ప్రతిష్ఠాత్మక క్లచ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం కానుండడంతో చెస్ ప్రపంచం దృష్టి అటువైపు మళ్లింది. ఈ టోర్నీలో ప్రపంచ చెస్ చరిత్రలోనే అత్యంత ఉత్కంఠభరితమైన కొన్ని పోరాటాలు జరగనున్నాయి. ముఖ్యంగా, చిరకాల ప్రత్యర్థులు, చెస్ దిగ్గజాలు అయిన భారత సూపర్‌స్టార్ విశ్వనాథన్ ఆనంద్ మరియు రష్యా గ్రేట్ గ్యారీ కాస్పరోవ్ మరోసారి తలపడనుండడం అభిమానుల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. వీరిద్దరి మధ్య ఇప్పటివరకు జరిగిన చారిత్రక పోరాటాల్లో కాస్పరోవ్‌కు మెరుగైన రికార్డు ఉండగా, ఈ కొత్త ఫార్మాట్‌లో ఆనంద్ విజయం సాధించి పాత రికార్డును తిరగరాస్తాడేమోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ టోర్నమెంట్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో ముఖ్య పోరు, ప్రస్తుత ప్రపంచ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) మరియు భారతదేశ యువ సంచలనం డి. గుకేశ్ మధ్య జరగనుంది. గుకేశ్ ఇటీవల కాలంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆటగాడిగా గుర్తింపు పొందాడు. అయితే, గుకేశ్‌పై అన్ని ఫార్మాట్‌లలో కార్ల్‌సన్‌దే పైచేయిగా ఉంది. ఈ పోరులో గుకేశ్ తన సమకాలీన ఆధిపత్యాన్ని చెరిపేసి, ప్రపంచ నంబర్ 1కు షాక్ ఇస్తాడని భారత అభిమానులు ఆశిస్తున్నారు. యువ ఆటగాడి దూకుడు మరియు అనుభవజ్ఞుడైన కార్ల్‌సన్ వ్యూహం మధ్య జరిగే ఈ ఘర్షణ అత్యంత ఆకర్షణీయంగా ఉండబోతుంది. క్లచ్ చెస్ టోర్నమెంట్ అనేది అంతర్జాతీయ చెస్ క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈవెంట్లలో ఒకటి. ఇది సాధారణంగా వేగవంతమైన రాపిడ్, బ్లిట్జ్ ఫార్మాట్‌లను కలిగి ఉంటుంది, ఇవి ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తాయి మరియు ఊహించని మలుపులకు అవకాశం ఇస్తాయి.

# వర్షాన్నీ లెక్క చేయకుండా గ్రామ సమస్యలు తెలుసుకున్న :జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




**బొల్లాపల్లి(పల్నాడు జిల్లా):**

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వర్షాన్ని సైతం లెక్క చేయకుండా బొల్లాపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రామంలో తలెత్తుతున్న పలు సమస్యలను పరిష్కరించాలన్న నిబద్ధతతో కలెక్టర్ ప్రజలతో మాట్లాడి వారి అర్జీలను స్వయంగా స్వీకరించారు.గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి పలు ముఖ్యమైన సమస్యలను తీసుకువచ్చారు. ముఖ్యంగా చప్పిడి వాగు చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ఆ ప్రాజెక్టు అమలు అయితే పరిసర ప్రాంతాల్లోని రైతులకు సాగునీటి సమస్య తీరుతుందని వివరించారు. అదేవిధంగా గ్రామంలోని కొత్త అంగన్వాడి సెంటర్ నిర్మాణం అవసరమని, ఇప్పటికే ఉన్న ఎస్సీ కాలనీ అంగన్వాడి భవనానికి మరమ్మత్తులు అవసరం ఉందని మహిళలు వివరించారు. చిన్నారుల విద్య, పోషకాహార సేవలు మెరుగుపడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. గ్రామంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను శాశ్వతంగా తీర్చిదిద్దాలని అభ్యర్థించారు. అలాగే గ్రామానికి వచ్చే ప్రయాణికులు, విద్యార్థుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ నిర్మాణం కూడా అత్యవసరమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. కలెక్టర్ కృతిక శుక్లా ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులకు దిశానిర్దేశాలు జారీ చేశారు. వర్షం పడుతున్నా ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ ధోరణిని గ్రామస్థులు అభినందించారు ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి ప్రాధాన్యమైన అంశం. అందుకే ప్రత్యక్షంగా గ్రామాలకు వచ్చి అవగాహన పొందుతున్నాం" అని కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.

## ముక్కంటి స్వామి బోర్డు మెంబర్ గా ఎన్నికైన రాఘవయ్యకు ఘన సన్మానం అంజూరు శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):**



శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా దండి రాఘవయ్య నియమించడం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతం. అదేవిధంగా దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా దండి రాఘవయ్య కి రావడం నాకు సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్ ఆవులపాటి శ్రీనివాసులు,చాంద్ భాషా, అశోక్ కుమార్,తేజు,అంజూరు వెంకటేష్ రాయల్ నాగేంద్ర, రాజా,జప్రూల,అబ్దుల్లా,సెల్వ తదితరులు పాల్గొన్నారు.

# అతడే భారత టీ20 జట్టు ఫ్యూచర్ కెప్టెన్



భారత క్రికెట్‌లో కెప్టెన్సీ విషయంలో పరిస్థితులు చాలా వేగంగా మారిపోయాయి. టీ20 ప్రపంచకప్ 2024కి ముందు వరకు.. టీమిండియా ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఉన్నాడు. కానీ అతడు టీ20 ప్రపంచకప్ టైటిల్ గెలిచాక పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పడం, ఆ తర్వాత టెస్టుల నుంచి కూడా తప్పుకోవడంతో కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. ఈ రెండు ఫార్మాట్‌ల నుంచి అతడు తప్పుకున్నాక కొత్త సారథిని ఎంపిక చేశారు. కానీ వన్డేల్లో మాత్రం అతడిని తప్పించి మరీ.. శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్ చేసింది బీసీసీఐ. ఆసియాకప్ 2025 కోసం భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా ను గిల్ ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో త్వరలోనే శుభ్‌మన్.. టీమిండియా ఆల్ ఫార్మాట్ కెప్టెన్ అవుతాడనే విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ ఈ వాదనను టీమిండియా మాజీ ప్లేయర్ రాబిన్ ఉతప్ప విభేధించాడు. వన్డే, టెస్టులలో గిల్ కెప్టెన్ అయినప్పటికీ టీ20లలో మాత్రం అతడికి సారథ్య బాధ్యతలు ఇప్పట్లో అప్పగించే అవకాశం లేదని చెప్పుకొ చ్చాడు. అందుకు గల కారణాన్ని సైతం వివరించాడు.'టెస్ట్ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ మంచి ఆటగాడని నేను అనుకుంటున్నా. వన్డేల్లోనూ అతడి గణాంకాలు బాగున్నాయి. కానీ కెప్టెన్ రేంజ్ ఆటగాడికి మరింత మెరుగైన గణాంకాలు ఉండాలి. భారత సెలక్టర్లు టీ20లకు కెప్టెన్‌గా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను పరిశీలిస్తారని భావిస్తున్నా. ఎందుకంటే భారత టీ20 జట్టులో గిల్ ఇంకా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోలేదు. ఆసియాకప్ 2025లోనూ గిల్ సరైన ప్రదర్శన చేయలేదు. దీంతో అభిషేక్ శర్మతో ఓపెనింగ్ చేసేందుకు సంజు శాంసన్, యశస్వి జైశ్వాల్ మధ్య పోటీ నెలకొంది' అని రాబిన్ ఉతప్ప అభిప్రాయపడ్డాడు. 'గిల్ టీ20 కెప్టెన్ కావాలంటే.. ముందుకు మెరుగైన ఆటతీరుతో జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకోవాలి. అందుకే అతడు ఇప్పట్లో అన్ని ఫార్మాట్‌లలో కెప్టెన్ అవుతాడని అనుకోవట్లేదు. భారత క్రికెట్‌లో రాత్రికి రాత్రే పరిస్థితులు మారిపోతాయని మనకు తెలుసు. వాస్తవంగా మాట్లాడుకోవాలంటే టీమిం డియాలో వైస్ కెప్టెన్సీకి ప్రాధాన్యత ఉండదు. ఎంతో మంది వైస్ కెప్టెన్‌లు కెప్టెన్‌లు కాకుండానే ఆటకు వీడ్కోలు పలికారు' అని రాబిన్ ఉతప్ప వ్యాఖ్యానించాడు.

# రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు

**ఏలూరు జిల్లా, చాట్రాయి మండల శుభోదయం (రిపోర్టర్ చంద్రశేఖర్):**



ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలోని వరి పండించే రైతులు వర్షాలు ఎక్కువగా ఉన్నందున ఎప్పటికప్పుడు వరి పంటను పరిసరాలను గమనించుకుంటూ ఉండాలని చాట్రాయి మండల వ్యవసాయాధి కారి బి శివశంకర్ రైతులకు సూచించారు. ప్రస్తుతం అధిక వర్షాలు అధిక ఉష్ణోగ్రతలు ఉండటం వలన అధిక యూరియా వాడటం వలన శాస్త్రీయ ఆకు మచ్చ తెగుళ్లు, మానిపండు తెగులు, పొడి తెగుళ్ల వచ్చే అవకాశం ఉంటుంద న్నారు. ప్రస్తుతం అక్కడక్కడ ఆకుమచ్చ తెగులను గుర్తించడం జరిగిందన్నారు ఈ బ్యాక్టీరియా ఆకు లోపలికి ప్రవేశించడం వలన అంచుల నుండి ఎండిపోవడం నారుమడి దశలో కుళ్ళి ఎండిపోవడం ఈ తెగులు లక్షణం అన్నారు. నత్రజని ఎరువులు తాత్కాలిగా ఆపేయాలని తెగులు ఆశించిన పొలాలలో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పొటాషి పొటాష్ ఎరువులను అంకురం ఏర్పడే దశలో వాడాల న్నారు. బ్యాటరీ ఆకుపచ్చ తెగుళ్ళను నివారించడానికి స్ట్రెప్టో మైసిన్ సల్ఫేట్ టెట్రో సైక్లిన్ కాంబినేషన్, కాపర్ఆక్సీ క్లోరైడ్ కాంబినేషన్ మందులను పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని తెలిపారు. తెగులు గమనించిన ఎడల ప్రోపికోనుజల్ ఒక మిల్లి మీటర్ కి ఒక లీటర్ లేదా హెక్సాకోనోజిల్ ఒక మిల్లీలీటర్ కు ఒక లీటర్ నీటిని పిచికారి చేయాలన్నారు. మానిపుండు తెగులు ఉన్న యెడల కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2.5 కు ఒక లీటర్ నీటిని లేదా కార్బన్డిజం ఒక గ్రాము ఒక లీటర్ నీటికి పిచికారి చేసిన యెడల పంటలను తెగుళ్ల నుండి కాపాడుకో వచ్చునని తెలిపారు.

## చదువుతో పాటు క్రీడలలో కూడా రాణిస్తున్న శ్రీ శారద హై స్కూల్ విద్యార్థులు

**తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):**



ములకలచెరువులోని శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా తమ సత్తా చాటుతున్నారు. కరస్పాండెంట్ సనత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్ గా నిలుస్తున్నారని, మరియు ఆటలలో కూడా బాగా రాణిస్తున్నారని, మండలంలోని ది బెస్ట్ స్కూల్ గా మా పాఠశాల నిలిచిందని క్రమశిక్షణలో గాని చదువులో గాని ఆటలలో గాని, అన్నిట్లోనూ మా పాఠశాల విద్యార్థులే ద బెస్ట్ విద్యార్థులు గా ఉన్నారని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే క్రీడలలో మా పాఠశాల విద్యార్థులే ప్రథమ స్థానాలలో వస్తున్నారని ఆయన అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం అందించిన ప్రతిభా పురస్కార అవార్డులు మండలంలోనే ఎవరికీ రాని మూడు ప్రతిభ వార్డులు మా పాఠశాలకు రావడం ఎంతో గర్వంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు, ఆటలలోను శిక్షణ ఇస్తున్నామని ఆయన అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

**వనపర్తి :** ఎన్నికల నగారా మోగించిన నిరంజనుడు.బాకీ కార్డుల పంపిణీకి ప్రజల అనూహ్య స్పందన.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొందపెట్టడం ఖాయం.వెల్లువలా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ శ్రేణులు.మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఎన్నికల నగారా మోగించి పాటగడ్డ(20వ వార్డ్)నందు అలవికాని, ఆచరణ సాధ్యం కాని,అమలు కానీ హామీలు ఇచ్చి బకాయిపడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు,వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్ కి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ,మహాలక్ష్మి ద్వారా మహిళకు 50000,రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా బరోసా,విద్యార్థినులకు స్కూటీలు,వృద్ధుల ఫించన్ల ద్వారా 44000,వికలాంగుల ఫించన్ల ద్వారా 44000,కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశచరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ

**భద్రత ఏర్పాట్లు,సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు.ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు..

## భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలి

**కోరుట్ల లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**

**కోరుట్ల :** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి పైన దాడి చేసిన లాయర్ ను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఆ సంఘాల ఆధ్వర్యంలో సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కుల వివక్ష కొనసాగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి పెద్ద హోదాలో ఉన్న దళిత ఉన్నంత వ్యక్తులకు ఎక్కడో ప్రాంతంలో అవమానం జరుగుతుందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి జరగడం దేశంలో జరుగుతున్న పరిణామాలకు నిదర్శనం అన్నారు. దేశంలోని మనువాదులు దళితులను అనుగదొక్కాలని కోణంలోని ఆలోచిస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఇతర రంగాలలో ఉన్న వారిని అవమానించడం కొనసాగుతున్నాయని అన్నారు. దళితులను అవమానిస్తే యావజ్జివ కారాగారా శిక్షణ, ఉరిశిక్ష అమలు అయ్యే విధంగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన మూర్ఖుడైన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, ఇంద్రాల హరీష్, పొట్ట లక్ష్మణ్, సామల దశరథం, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కండ్లే మైకల్, మైస అనంతరావు,చిట్యాల లచ్చయ్య, దామ శ్రావణ్, మైస నవీన్, కల్లూరి దేవయ్య, ఐలాపూర్ లక్ష్మణ్, దామ ఆనంద్, గంగాధర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల దగ్గరికే లాకర్లు.. ఆరమ్ నుంచి కొత్త సర్వీస్.

**హైదరాబాద్ :** ప్రైవేటు సేఫ్ డిపాజిట్ లాకర్ల సంస్థ ఆరమ్ హైదరాబాద్లో ప్రవేశించింది. 24 గంటలూ అందుబాటులో ఉండే టెక్ ఎనేబుల్డ్ బ్యాంకు లాకర్ సేవలను సత్వ మాగ్నస్, అపర్ణ సరోవర్ గ్రాండ్ గేటెడ్ కమ్యూనిటీల్లో అందిస్తోంది. స్విస్ తరహా భద్రత, 24 గంటల్లో ఎప్పుడైనా యాక్సెస్ చేసుకోగల సౌకర్యంతో ఖరీదైన ఇండ్లకు ఈ సదుపాయాన్ని అందిస్తున్నామని ఆరమ్ ప్రకటించింది. 2026 నాటికి 50 ప్రీమియం కమ్యూనిటీల్లో 10వేల లాకర్లను అమర్చుతామని తెలిపింది. ఇది వరకే బెంగళూరు, విశాఖపట్నంలో వేలాది లాకర్లను అమర్చామని ప్రకటించింది. ప్రతి లాకర్కు రూ. కోటి వరకు బీమా ఉంటుంది. విలువైన వస్తువులు తీసుకోవడానికి ప్రైవేటు లాంజ్కు వెళ్లవచ్చు. యాప్ ఆధారిత యాక్సెస్ ఉంటుందని ఆరమ్ సీఈఓ విజయ్ అరిశెట్టి తెలిపారు. ఈ ఏడాది చివరకు ఐదు వేల లాకర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. లాకర్లకు అద్దె రూ.25 వేల వరకు ఉంటుందని చెప్పారు.

## స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**సిద్దిపేట :** జిల్లాలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగాఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూ లతో కలిసి ఐడి ఓసి సమావేశ మందిరంలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని. జిల్లాలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిదని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్ఎచ్ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిఎల్బి గరిమా అగ్రవాల్, ఎసి రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఏసీపీలు, ఆర్డీఓలు, సీఈఓ, డిఆర్డిఓ, డీపీఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..







## 'మాస్ జాతర' పాటపై నెటిజన్ల ట్రోల్స్.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన రవితేజ!

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న మోస్ట్ అవైయిటెడ్ చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమా పలు కారణాల వల్ల విడుదల వాయిదా పడుతూ వస్తోంది. దీంతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఈక్రమంలోనే.. రవితేజ 'మాస్ జాతర' ఫుల్ ఎంటర్‌టైన్ చేసేందుకు అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో చిత్రబృందం ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తాజాగా, రవితేజ, శ్రీలీల భాను భోగవరపు సుమతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా.. గత కొద్ది రోజులుగా 'మాస్ జాతర' సాంగ్‌పై ట్రోల్స్ చేస్తున్న నెటిజన్లకు రవితేజ కౌంటర్ ఇచ్చాడు. అసలు విషయంలోకి వెళితే.. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన ఓలే ఓలే సాంగ్ బాగానే మార్కులు కొట్టేసి యూట్యూబ్‌లో ట్రెండింగ్ అయింది. ఇది ఎంతగా పాపులర్ అయ్యిందో.. అంతే స్థాయిలో విమర్శలు, ట్రోల్స్ కూడా ఎదుర్కొంది. ఇందులో "నీ అమ్మ, నీ అయ్యా, నీ అక్క, నీ చెల్లి గుంట నీ ఒళ్లో కొచ్చి పంట, సిగ్గు లేదు, షేరము లేదు, లాగు లేదు" అనే పదాలు వివాదాస్పదమయ్యాయి. చాలామంది అసభ్యంగా ఉందంటూ ట్రోల్స్ చేస్తున్నారు. జానపద స్టైల్ పేరుతో పాటలను పాడు చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే రవితేజ ఈ విషయంపై స్పందిస్తూ.. "పాటలోని కొన్ని లైన్స్ మాత్రమే విని కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ ఆ పాట అర్థం తెలియాలంటే సినిమా చూస్తేనే అర్థమవుతుంది. కాబట్టి ట్రోల్స్ చేయడం కరెక్ట్ కాదు.. మొత్తం వినండి. ఈ పాటను కథ డిమాండ్‌ను బట్టి పెట్టారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలు పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది. వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారు." అని చెప్పుకొచ్చారు. కాగా, 'మాస్ జాతర' మూవీ శ్రీలీల, రవితేజ కాంబోలో రాబోతున్న రెండో ప్రాజెక్ట్ కావడంతో ప్రేక్షకుల్లో అంచనాలున్నాయి. భాను భోగవరపు దర్శకత్వంలో రాబోతుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు.

## ఇది నాకు పెద్ద సవాలుగా మారింది..

మలయాళ యంగ్ హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ 'హలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ తర్వాత తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు దక్కించుకుని ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇక ఇటీవల లోకా: చాప్టర్ 1' సినిమాతో అమ్మడు రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ మూవీ ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌గా నిలిచింది. అంతేకాకుండా 'లోకా:చాప్టర్1' మూవీతో కళ్యాణి సూపర్ హీరోగా మారిన మొదటి బ్యూటీగా రికార్డు క్రియేట్ చేసింది. భారీ కలెక్షన్లు రాబట్టి.. బాక్సాఫీసును షేక్ చేస్తోంది. ఇప్పటికీ థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్‌గా సాగుతోంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, కళ్యాణి ప్రియదర్శన్ ఓ కొత్త సినిమాను ప్రటిస్తూ ఓ పోస్ట్ పెట్టింది. 'జీని' తమిళ చిత్రంతో రాబోతుంది. ఇక ఇందులోంచి ఫస్ట్ సింగిల్ 'అబ్డి.. అబ్డి' సాంగ్ షేర్ చేస్తూ.. "నటిగా నేను ఎప్పుడూ చేయని పనులు చేయడానికి నన్ను నేను సిద్ధం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. ఇది నాకు సవాలుగా మారింది. ఈ పాట అలాంటి క్షణాలలో ఒకటి. మా దర్శకుడు భువనేష్ దాని గురించి నాకు చెప్పినప్పుడు, అతను ఇంత మంచి వాణిజ్య సంగీత భాగాన్ని 'జీని' కథలో నిజమైన, ముఖ్యమైన భాగంగా ఎంత చక్కగా తీర్చిదిద్దాడో చూసి నేను ఆశ్చర్యపోయాను. మీరందరూ దానిని సినిమాలో చూసే వరకు నేను వేచి ఉండలేను. దాని వెనుక ఉన్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఈ సినిమా కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను. కొత్తగా ప్రయత్నించాను. మీ అందరికీ ఇది నచ్చుతుందని నేను నిజంగా ఆశిస్తున్నాను" అని రాసుకొచ్చింది. అలాగే రెడ్ కలర్ డ్రెస్ ధరించి నడుము, చూపిస్తూ కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది.



## కార్తీ 'వా వాతియార్' రిలీజ్ డేట్ ఫిక్స్..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి వచ్చిన కార్తీ ఎన్నో హిట్స్ తన ఖాతాలో వేసుకున్నారు. గత ఏడాది 'సత్యం సుందరం'తో ప్రేక్షకులను మెప్పించారు. ప్రజెంట్ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. తన నటనతో ప్రేక్షకుల కట్టిపడేసిన కార్తీ 'వా వాతియార్' మూవీతో రాబోతున్నారు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై కెఇ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఇక ఇందులో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం విశేషం. ఇప్పటికే ఖాకి, సర్దార్ వంటి చిత్రాల్లో పోలీస్‌గా నటించిన ఆయన మూడో సారి అదే గెటప్‌లో కనిపించనున్నాడు. ఈ సినిమాలో సత్యరాజ్, రాజ్ కిరణ్, జిఎం సుందర్, కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే 'వా వాతియార్' నుంచి విడుదలైన అప్డేట్స్ ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఇక ఈ మూవీ పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. దీంతో కార్తీ ఫ్యాన్స్ తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఎప్పుడెప్పుడు థియేటర్స్‌లోకి వస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, మూవీ మేకర్స్ 'వా వాతియార్' రిలీజ్ తేదీని ప్రకటిస్తూ అధికారిక ప్రకటన చేశారు. ఈ సినిమా డిసెంబర్ 5న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు తెలుపుతూ.. కార్తీ ఓ తాడు పట్టుకుని నిల్చొన్న పోస్టర్‌ను షేర్ చేశారు. ఇక పోస్టర్‌నంతా ఎరుపు రంగుతో డిజైన చేయడం గమనార్హం. ఈ పోస్టకు "ది స్వాగ్ మాస్టర్ డేట్ లాక్ చేసుకున్నాడు. డిసెంబర్ 5న 'వా వాతియార్' థియేటర్స్‌లో బ్లాస్ట్ చేయనుంది" అనే క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న కార్తీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.





## కాంతారకు అక్కడ షాకే..



గత గురువారం ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైంది కాంతార: చాప్టర్-1 సినిమా. రిలీజ్ ముంగిట అడ్వాన్స్ బుకింగ్స్ ఆశించినంత జోరుగా లేకపోయినా.. విడుదల రోజు అద్భుత స్పందనే వచ్చిందీ చిత్రానికి. తొలి రోజే రూ.90 కోట్ల దాకా గ్రాస్ కొల్లగొట్టిందీ సినిమా. వీకెండ్లోనే వసూళ్లు రూ.300 కోట్లను దాటిపోయాయి. వారాంతం అయ్యాక వసూళ్లు డ్రాప్ అయినప్పటికీ.. అది ఆందోళన కలిగించే స్థాయిలో అయితే లేదు. కన్నడ, తెలుగు, తమిళంలో సినిమాకు మంచి స్పందనే వస్తోంది. దేశవ్యాప్తంగా కాంతార ప్రీక్వెల్ మంచి ఊపులోనే సాగుతోంది. ఈ వీకెండ్లో పెద్ద రిలీజ్‌లేమీ లేవు కాబట్టి.. కాంతార: చాప్టర్-1 ఇండియన్ బాక్సాఫీస్‌లో లీడర్‌గా కొనసాగడం ఖాయం. కన్నడలో, హిందీలో సినిమాకు లాంగ్ రన్ ఉంటుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. తెలుగులో కూడా దీపావళి సినిమాలు వచ్చే వరకు కాంతారకు ఢోకా లేనట్లే. మొత్తంగా ఇండియాలో అన్ని ఏరియాల బయ్యర్లకు మంచి లాభాలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. కానీ ఓవర్సీస్‌లో మాత్రం కాంతార: చాప్టర్-1కు బాక్సాఫీస్ దగ్గర షాక్ తప్పేలా లేదు. ముఖ్యంగా యుఎస్‌లో ఈ సినిమా బయ్యర్‌కు నష్టాలు అనివార్యంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమా ఓవర్సీస్ రైట్స్ కోసం ఏకంగా 50 కోట్ల దాకా పెట్టుబడి పెట్టేశారు. కాంతార ప్రీక్వెల్ కావడంతో జనం ఎగబడి చూస్తారనే ధీమాతో భారీ పెట్టుబడి పెట్టారు. కానీ ఈ చిత్రం ప్రిమియర్స్ నుంచే ఆశించిన వసూళ్లు రాబట్టలేదు. వీకెండ్ అయ్యేసరికి వసూళ్లు 2.7 మిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయి. రెండో వీకెండ్ కూడా మంచి వసూళ్లే వస్తాయని అంచనా వేస్తున్నప్పటికీ.. అవి సరిపోవు. ఫుల్ రన్లో వసూళ్లు 4-5 మిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

## విక్రమ్ కొడుకు కామెంట్లపై దుమారం



కోలీవుడ్లో అరంగేట్రానికి ముందే మంచి హైప్ తెచ్చుకున్నప్పటికీ.. తొలి సినిమా విషయంలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో బాగా ఇబ్బంది పడ్డ నటుడు ధ్రువ్ విక్రమ్. లెజెండరీ నటుడు విక్రమ్ తనయుడైన ఈ కుర్రాడిని అర్జున్ రెడ్డి రీమేక్ వర్మతో లాంచ్ చేయాలనుకున్నారు. కానీ సీనియర్ దర్శకుడు బాల తీసిన ఆ సినిమాపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ చిత్రాన్ని ట్రాష్‌లో పడేశారు.మళ్లీ ఆదిత్య వర్మ పేరుతో అదే సినిమాను అర్జున్ రెడ్డి అసిస్టెండ్ డైరెక్టర్ గిరీశయ్యతో రీమేక్ చేయిస్తే.. అది ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ధ్రువ్ నటనకు పాజిటివ్ ఫీడ్ బ్యాకే వచ్చింది. తర్వాత తన తండ్రి విక్రమ్‌తో కలిసి మహాన్ మూవీ చేశాడు. ఆ సినిమాలో ధ్రువ్ పాత్రకు, నటనకు మంచి పేరే వచ్చింది. కట్ చేస్తే తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు బైసన్ అనే సినిమాతో రాబోతున్నాడు. పరియేరుం పెరుమాల్, కర్ణన్, మామన్నన్, వాళై లాంటి గొప్ప సినిమాలు తీసిన మారి సెల్వరాజ్.. ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేశాడు. ఈ సినిమా ప్రోమోలు గొప్పగా అనిపించాయి. ఐతే దీపావళి కానుకగా ఈ నెల 17న బైసన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ ఈవెంట్లో ధ్రువ్ చేసిన కామెంట్స్ వివాదాస్పదం అయ్యాయి. తన తొలి రెండు చిత్రాలను ప్రేక్షకులు చూడకపోయినా. పర్వాలేదని.. కానీ బైసన్ మాత్రం కచ్చితంగా చూడాలని.. సినిమాల్లోకి ఇదే తన అసలైన ఎంట్రీ అని భావిస్తున్నానని ధ్రువ్ పేర్కొన్నాడు.